# 54

# మనం జయించడానికి అయిదు కారణాలు!

## (17:14-18)

ప్రకటన గ్రంథం యొక్క చర్చనీయాంశము విజయం: మనం దేవుని పక్షాన నిలిస్తే, గెలుస్తాం! దీన్ని అతి శ్రేష్ఠంగా వ్యక్తపరచేది 17:14 అని కొందరు నమ్ముతారు: "వీరు గొఱ్ఱెపిల్లతో యుద్ధము చేతురు గాని, గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునై యున్నందునను,[1] తనతో కూడ ఉండినవారు పిలువబడినవారై, యేర్పరచబడినవారై నమ్మకమైనవారై యున్నందునను, ఆయన ఆ రాజులను జయించెను." "జయించెను" అని తర్జుమా చేయబడిన గ్రీకు క్రియా వాచక రూపం *nike* – "విజయము."

ఈ విజయము అల్పమైన గెలుపు కాదు. క్రైస్తవ్యానికి ఉన్న శత్రువులు తేటగా, నరములను క్రుంగదీయు వివరాలతో చిత్రింపబడ్డారు. అధ్యాయం 12 మహా ఘటసర్పాన్ని పరిచయం చేస్తుంది. 13వ అధ్యాయం వాని స్నేహితులలో యిద్దరిని గూర్చి, రెండు మృగాలను గూర్చి తెలుపుతోంది. ఘటసర్పము యొక్క మూడవ మిత్రము నేత్రములు మిరుమిట్లు గొలిపే రంగుల్లో 17వ అధ్యాయమునందు చిత్రించబడింది: బబులోను మహా వేశ్య – ఆ దినాల్లో, రోమా పట్టణం.

బబులోను యొక్క పలుకుబడి బహు దూరాలకు చేరుకుంది. ఆ వేశ్య కూర్చున్న విస్తార జలములు "ప్రజలను, జన సమూహములను, జనములను, ఆయా భాషలు మాటలాడువారిని సూచించును" అని 17:15లో ఉంది – లోకములోని జనులందరిని యిది కలుపుతోంది.

> ప్రకటన వ్రాయబడుతున్న కాలంలో ... , రోమా తన ఔన్నత్యపు శిఖరాగ్రమున ఉన్నది. బ్రిటిష్ దీవులనుండి ఆఫ్రికా ఎడారివరకు, అట్లాంటిక్ మహా సముద్రమునుండి యూఫ్రటీసువరకు దాని సరిహద్దులు విస్తరించియుండెను. ఆనాటి ప్రజలకు రోమే లోకంగా ఉండేది.[2]

17:18లో బబులోను (ఆ స్త్రీ) "భూ రాజులనేలు మహా పట్టణమే" అని వర్ణించబడింది. "వారు పదిమంది రాజులని ... దేవదూత తెలిపాడు. వారికందరికి ఏకాభిప్రాయముంది వారు తమ అధికారమును శక్తిని ఆ మృగానికి యిచ్చారు. వీరు గొఱ్ఱెపిల్లతో యుద్ధం చేస్తారు" (17:12-14ఎ).

ప్రస్తావించబడిన యుద్ధము ముందుగా చర్చించబడిన యుద్ధమైయుంటుంది,[3]

అయితే అది 12:17లో[4] సూచింపబడిన సంఘర్షణయై ఉండవచ్చు. ఘటసర్పము కలతచెందినప్పుడు, “దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు” ఉన్నవారితో “యుద్ధము చేయుటకై బయలుదేరింది.” మరోవిధంగా చేప్పాలంటే, మేలు కీడుల మధ్య కొనసాగుతున్న పోరాటమిది. మనలో ప్రతి ఒక్కరు పాల్గొనే యుద్ధమే యిది.[5]

ప్రభువుకు విరోధంగా నిలిచిన సైన్యాలను నీ మనస్సులో చిత్రించుకుంటే, “గొఱ్ఱెపిల్ల వారిని జయించెను” అనే మాటలను నీవు మరెక్కువగా అభినందించగలవు. ఇది అంత అల్పమైన విజయము కాదు అని నేను మరల చెప్పుతాను.

ఈ విజయంలో అనేక సంగతులు యిమిడియున్నాయి, కాని మన లేఖనము తెలిపిన అయిదు విషయాలను నేను (హైలైట్) ప్రత్యేకంగా ఎత్తి చూపగోరతాను: జయించడానికి అయిదు కారణాలు!

## యేసు తన రక్తం చిందించినందున మనం గెలుస్తాం (17:14)

“గొఱ్ఱెపిల్ల వారిని జయించెనని” మన లేఖన భాగం చెప్పినప్పుడు, 5వ అధ్యాయంలో గొఱ్ఱెపిల్లకు యివ్వబడిన మన పరిచయ భాగం నాకు గుర్తొస్తుంది. “మరియు సింహాసనమునకును ... పెద్దలకును మధ్యను, వధింపబడినట్లుండిన గొఱ్ఱెపిల్ల నిలిచి యుండుట చూచితిని” (6ఎ వ.). అటుపిమ్మట, మహా ఘటసర్పము, సాతాను, 12వ అధ్యాయంలో, ఓడింపబడుట మనస్సుకు వస్తుంది: “మరియు ఒక గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పుట వింటిని – రాత్రింబగళ్లు మన దేవునియెదుట మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడియున్నాడు. ... వారు *గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు* ... వానిని జయించియున్నారు” (10, 11ఎ వచనాలు). అధికమైన విషయాలు యిందులో ఏమున్నా, “అంతిమ విజయము” “గొఱ్ఱెపిల్ల రక్తమునుబట్టి” కలుగుతుందనేదానినుండి మన దృష్టిని ఎన్నడూ మరల్చకూడదు. F. W. Farrar యిలా రాశాడు:

> అందరిచే వ్యతిరేకించబడి, క్రైస్తవ్యం జయించింది ... గ్రీకు దేవాలయముపై సమాధులు గెలిచాయి; మద్యపు పాత్ర మరియు భోజనపు విందుపై అవమానకరమైన సిలువ ... లోకము యొక్క చెరిపెడి ఆదర్శాలు మత్తు కలిగించే విలాసాలు, లోకం యొక్క మంత్ర ముగ్ధులను కట్టుకథలు, పూర్వము కాని మతాలు ... అన్నియు సిలువ కొయ్యకు ముందు పారిపోతాయి! అవును, నా సహోదరులారా, లోకానికి నిజమైన రాజైయున్నవారి రుదిరము స్రవించే కరములను ఆ సిలువ ఎత్తి పట్టింది. తన్ను వెంబడించేవారి బలహీనతలో ఆయన తన బలాన్ని పరిపూర్ణం చేసి; పైకెత్తబడినవాడై, మనుష్యులందరిని తనవైపుకు ఆకర్షించుకుంటారు.[6]

## మనం గెలుస్తాం ఎందుకంటె పాపము స్వనాశనకారి (17:16)

మన విజయంలో మరొక విశేషం 16వ వచనంలో కన్పిస్తుంది. ఆ వచనం తొలుత "పది కొమ్ములను ... మరియు మృగాన్ని" ప్రస్తావిస్తుంది. "ఈ పది కొమ్ములు" వేశ్యచే చెరపబడిన పదిమంది రాజులైయుండవచ్చు (17:2). వారు తమ బలాన్ని అధికారాన్ని మృగానికి అప్పగించినవారు (17:12, 13).[7] బబులోను ఆ మృగముపై కూర్చుండినట్టు చిత్రింపబడింది (17:3). ఆ రాజులు మృగము మీదను, వేశ్య మీదను ఆధారపడినట్టు నొక్కి చెప్పబడింది.

తరువాత 16వ వచనం దిగ్భ్రమకలిగించే ప్రతిపాదన చేస్తుంది: ఆ సామంత రాజులును, క్రూర మృగములును ఏకమై కడకు ఆ స్త్రీకి వ్యతిరేకంగా తిరుగుతారు:[8] "ఒకప్పుడు వారిని మంత్ర ముగ్ధులను చేసిన వేశ్యపై గతంలో వారికి ఎంత భక్తి ఉండిందో అంతగా సాతాను సంబంధంగానే హేతు విరుద్ధమైన ద్వేషంతో ఉన్నారు."[9] వారు "వేశ్యను ద్వేషించి, దానిని దిక్కులేనిదిగాను దిగంబరిగాను[10] చేసి, దాని మాంసమును[11] భక్షించి[12] అగ్నిచేత[13] దానిని బొత్తిగా కాల్చివేతురు."[14]

పుటనుండి ద్వేషము రేగింది. తమ గత ప్రేయసిని చంపడంతో రాజులును మృగమును సంతృప్తి చెందలేదు. వారి వాంఛ దానిని చెరిపి సంపూర్ణంగా నాశనం చేయడంకంటె ఏ తక్కువతో వారు తృప్తినొందరు. అది ఉలికిపడజేయునంతగా చేయు ప్రజా సంహారము.[15]

ఈ మాటలు 18వ అధ్యాయం యొక్క ముందు దృశ్యమైయున్నాయి. రోమా పట్టణం యొక్క నాశనాన్ని అవి వర్ణిస్తాయి. 1వ వచనంలో "మహా వేశ్యకు చేయబడు తీర్పును కనుపరచెదనని" దూత యోహానుకు తెలిపాడు. అదెలా సంభవించబోతుందో అపొస్తలునికి ముందు దృశ్యం యివ్వడం 16వ వచనం యొక్క ఉద్దేశం: చివరికి దాని చెలికాండ్రే దానికి విరోధంగా తిరుగుతారు.

> రోముకుండిన ప్రధానమైన బలహీనత వివిధములైన జనములను ఒకటిగా మిళితం చేయడమే. రోము జయించి బలవంతం మీద స్వాధీనంలో ఉంచుకోగలదు, కాని జయించినవారిని క్రిందికి మీదికి ఏకమైయున్న రాజ్యముగా అతికించే శక్తి దానికి లేదు. రాబోయే నాల్గవ గొప్ప సామ్రాజ్యాన్ని అతడు చూచినప్పుడు, ఈ బలహీనత నెబుకద్నెజరునకు కలలో బయలుపరచబడింది; రోము "కొంతమట్టునకు ఇనుపవిగాను కొంతమట్టుకు మట్టివిగాను ఉన్నట్టు ఆ రాజ్యము ఒక విషయంలో బలముగాను ఒక విషయంలో నీరసముగాను ఉండును. ... యినుము మట్టితో అతకనట్లు వారు ఒకరితో ఒకరు పొసగకయుందురు" [దానియేలు 2:42, 43; ASV].[16]

గత పాఠంలో, ఆ రాజులు మృగముతోను, వేశ్యతోను స్నేహ భావంతో ఉండింది నిజమైన ఆప్యాయతను బట్టి కాక, తమ అభిలాషలచేత మరుల్కొల్పబడిన దాని ఫలితమేనని నేను తెలిపాను. రాజకీయ సంబంధాలు ఆలాగే ఉంటాయని మనమందరం చూచాం. ఆలాటి సంబంధాలు ఆరంభంనుండి కదిలాడుతునే ఉంటాయి. ఇలా స్నేహితులనబడిన వారందరు సాధారణంగా కక్షలతోనే అంతమౌతారు.

అనేకమంది రచయితలు 16వ వచనాన్ని అక్షరార్థంగా తీసికొంటారు. రోమా పట్టణంలో ఎక్కువ భాగం కాల్చాడన్న నేరం మోపబడిన నీరోను కొందరు సూచిస్తారు. 400ల్లో పట్టణాన్ని పాడుచేసిన అనాగరికులైన దుండగులను కొందరు ప్రస్తావిస్తారు. Henry Swete యిలా రాశాడు, *"[రోమా సామ్రాజ్యపు] క్షీణత, పతనాన్ని గూర్చి చదివిన* ఎవడును సెయింట్ యోహాను యొక్క ప్రవచనం యొక్క జనరల్ ట్రెండ్‌ను ఉదహరించి సమర్థించనివాడు విషయాన్ని పోగొట్టుకున్నవాడైయుంటాడు."[17] ఆ వచనాన్ని మనం అక్షరార్థంగా తీసికొన్నా, లేకున్నా, చివరికి రోము పాపాలు దాన్ని పట్టుకుంటాయి.[18] స్నేహితులుగా తాను లెక్కించుకున్నవారిమీద అది ఆధారపడజాలదు.

వ్యాఖ్యానాల పర్వతంగుండా నా మార్గాన్ని నేను తీసికొనగా, ఒక ప్రయోగం మాత్రం విసుగుపుట్టించేంతగా మరల మరల కనబడింది: ఒకడు తప్పకుండ పాపము "స్వనాశన బీజాలను" తన వెంట తీసికొని పోతుందని వ్యాఖ్యానకర్తలందరు నొక్కి చెప్పారు. ఈ సూత్రం 16వ వచనంలో ఉదాహరించబడింది. దావీదు యిలా వ్రాశాడు, "చెడ్డవారిని చూచి నీవు వ్యసనపడకుము దుష్కార్యములు చేయువారిని చూచి మత్సరపడకుము. వారు గడ్డివలెనే త్వరగా ఎండిపోవుదురు" (కీర్తన 37:1, 2ఎ). మనకు యిలాటి వివరణను యియ్యగా, దుష్కార్యము చేయువారు అంత ఎదిరింపబడజాలని లేక స్థిరమైన వారుగా కన్పించరు.

## దేవుడు నియంత్రించుతున్నందున మనం గెలుస్తాం (17:17)

మనకు విజయం తథ్యమని నమ్మడానికి మరో కారణం 17వ వచనంలో ఉంది. ఈ వచనం ప్రకటనలో బహుగా ఆలోచన రేకెత్తునదైయుంది: "దేవుని మాటలు నెరవేరువరకు వారు ఏకాభిప్రాయముగలవారై తమ రాజ్యమును ఆ మృగమునకు అప్పగించుటవలన తన సంకల్పము కొనసాగించునట్లు దేవుడు[19] వారికి బుద్ధి పుట్టించెను." పదిమంది రాజులు "ఏకాభిప్రాయము" గలవారై "తమ బలమును అధికారమును ఆ మృగమునకు" అప్పగించినట్టు ముందుగా చెప్పబడింది (17:13). ఇప్పుడు, తన ఉద్దేశాన్ని నెరవేర్చుటకు లేక జరిగించుటకు దేవుడు *"వారికి బుద్ధి పుట్టించెను"* అని 17వ వచనం మనకు తెలుపుతోంది! "అయిష్టంగాను మరియు ఉద్దేశ రహితంగాను,"[20] దేవుని శత్రువులు జరిగించే సమస్తము కడకు ఆయన పనిని ముందుకు సాగజేస్తుంది.

ఇది యొక ఆశ్చర్యకరమైన భావన కాదా? మృగముతో రాజులకున్న సఖ్యత (స్నేహము) క్రైస్తవ్యానికి ఆటంకముగానున్నట్టు కన్పించింది, కాని మృగమును రాజులును ఏకీభవించి బబులోనుకు వ్యతిరేకముగా తిరిగి దాన్ని నాశనం చేయడానికి మార్గాన్ని సరాళం చేసినట్టు 17వ వచనం అంటుంది.

రాజుల హృదయాల్లో దీన్ని దేవుడు ఎలా ఉంచుతాడు, లేదా దేవుడు వారిని ఎలా వశపరచుకుంటాడు అనే ప్రశ్నలు నన్ను అడుగవద్దు. నాకు తెలియదు, ఆయన అలా చేశాడన్న వాస్తవాన్ని నేను విశ్వాసంతో అంగీకరిస్తా. ఎవరి ఆధారాలు ఆయనకు విరోధంగా జగడమాడేలా ఉండాయో ఆలాటి దేశాలను జనములను సహితం దేవుడు తన వశములో ఉంచుకొన్న ఉదాహరణలతో బైబిలు నింపబడియుంది. Homer Hailey యిలా అన్నాడు,

> దేవుడు వారికి ఎలా "బుద్ధి పుట్టించాడు" అని అడగడం వ్యర్థం: అది ఆయనకు మాత్రమే తెలుసు. చరిత్ర అంతటిలో తన ఉద్దేశాన్ని నెరవేర్చుకొనుటకు మనుష్యులను జనములను వాడుకొనినట్టు లేఖనం తేటగా బయలుపరుస్తుంది. గిద్యోను కాలంలో మిద్యాను సందర్భంలోలా (న్యాయాధిపతులు 7:22) ఒక జనాన్ని అంతరంగ పోరుకు వారికే విరోధంగా ఆయన తిప్పగలడు సౌలు దినాల్లో ఫిలిష్తీయులను (1 సమూయేలు 14:20) అమ్మోనీయులును మోయాబీయులును శేయీరు పర్వతమునకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు, యూదా సైన్యం ఖడ్గం ఎత్తకుండగనే రాజైన యెహోషాపాతుకు దేవుడు విజయమిచ్చాడు (2 దినవృత్తాంతములు 20:23).[21]

"మహోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైని అధికారియైయున్నాడని" ప్రవక్తయైన దానియేలు చెప్పాడు (దానియేలు 4:17). ప్రకటనలో ఈ సత్యం మాటి మాటికి నొక్కి చెప్పబడింది – కాని మనం చదువుతున్న దానికంటె ఎక్కువ స్పష్టంగా మరి ఏ యితర లేఖనం తెలుపదు!

## యేసుక్రీస్తు అందరికి ప్రభువైయున్నందున మనం గెలుస్తాం (17:14)

14వ వచనంలో ఉన్న కీలక ఆలోచన మనం చెప్పినదానికంతటికి సంబంధించినది: "గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునైయున్నందున" ఆయన వారిని జయించారు (14బి, సి వ.). 19వ అధ్యాయంలో జయించడానికి ప్రభువైన యేసు వెళ్లుతున్నప్పుడు, "**– రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును** అను నామము ఆయన వస్త్రము మీద" వ్రాయబడియుండెను (16 వ.).[22] క్రీస్తువారి ఏలుబడిని గూర్చి నెపోలియన్ యిలా అన్నాడు,

> నీవు సామ్రాజ్యాలను గూర్చియు అధికారులను గూర్చియు మాట్లాడతావు. సరే, మహా అలెగ్జాండరు, జూలియస్ సీజరు, చార్లేమగ్నే, నేనును సామ్రాజ్యాలను స్థాపించాం, కాని మేము వాటిని దేనిమీద స్థాపించాం? సైన్య బలంచేతనే. క్రీస్తు తన రాజ్యాన్ని ప్రేమ మీద స్థాపించారు, ఈ క్షణంలో ఆయన కొరకు చనిపోవడానికి కోట్లకొలది మంది సిద్ధంగా ఉన్నారు. ... ఏ సైన్యాన్ని గాని, జెండాలను గాని లేదా తీవ్రంగా ఎదుర్కొనేదాన్ని దేనిని నేను చూడడం లేదు; అయినా రహస్యమైన శక్తి ఏదో ఉంది, (అది) క్రైస్తవ్యం పట్ల అక్కరతో పని చేస్తుంది. మహా అదృశ్యుడగువానియందలి ఉమ్మడి విశ్వాసంచేత యిక్కడ అక్కడ మనుష్యులు రహస్యంగా బలపరచబడుతున్నారు. నేను నా కాలానికి ముందు చనిపోతా, పురుగులకు ఆహారమగునట్టు నా దేహము భూమికి అప్పగింపబడుతుంది. మహా నెపోలియన్ అని పిలువబడేవాని గతి అదైయుంటుంది. అయితే క్రీస్తువైపు చూడు, ప్రతి దేశంలో గౌరవించబడి ప్రేమించబడుతున్నాడు. ఆయన రాజ్యంవైపు చూడు, తక్కిన రాజ్యములన్నిటికి పైగా నిలిచినదైయుంది. ఆయన జీవితం నరుని జీవితం కాదు; ఆయన మరణం మానవునిది కాదు దేవుని మరణమే.[23]

ముందు, దేవుడు ఏలుతున్నాడనే విషయాన్ని నొక్కి చెప్పాను. ఇప్పుడు దానిని పెద్ద అక్షరాలతో వ్రాయి: **దేవుడు ఏలుతున్నాడు.** (దేవుడు నియంత్రిత.)

## తన ఏర్పాటులో యేసు మనలను చేర్చుకొన్నందున మనం గెలుస్తాం (17:14)

ఇంతవరకు చెప్పబడిందంతా ఉత్సాహంగానే ఉంది, కాని ఎందుకు ప్రభువు జయించారు అనేదానిమీద నొక్కి చెప్పబడుతుంది. మన అంశమేమో "మనం జయించడానికి అయిదు కారణాలు." ఒకవిధంగా, కడపటి సత్యం బహు పులకరింప జేసేదిగా ఉంది. మనం గెలుస్తాం ఎందుకంటె తన మహా గొప్ప ప్లానులో ప్రభువు మనలను భాగంగా చేసికొన్నారు.

ప్రభువువారి విజయానికి కారణం ఆయన "ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునైయున్నందున" అని చెప్పిన తరువాత, ఆయన ఒంటరిగా లేరు అని ఈ లేఖన భాగం అంటుంది.[24] ఆయన అనుచరుల యొక్క శీలాన్ని సహితం అది అవుట్‌లైన్ చేస్తుంది: "తనతో కూడ ఉండినవారు పిలువబడినవారై, యేర్పరచబడినవారై, నమ్మకమైనవారై యున్నందునను" (14డి వ.).

ప్రభువైన యేసుతో జయాన్ని పంచుకునేవారికి యింతకంటె శ్రేష్ఠంగా వ్యక్తపరచిన వర్ణన ఏదీలేదు. ఉపయోగించిన పదాలు ప్రభువు మనకు ఏమి చేశారో, మనం దానికి ఎలా స్పందించామో నొక్కి చెప్తుతాయి: మొదట, మనం "పిలువబడినవారం" భూమిమీద ఉన్నప్పుడు, "నన్ను వెంబడించుడి" అని ప్రభువు తన శిష్యులను పిలిచారు (మత్తయి 4:19; 8:22; 9:9; 19:21). నేడు, మనం సువార్త ద్వారా పిలువబడ్డాం (2 థెస్సలొనీకయులకు 2:14), అయినా సవాలు ఒక్కటిగానే మిగిలియుంది: "అప్పుడు యేసు ... 'ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల, తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను' " (మత్తయి 16:24). పత్రికలలో "పిలువబడినవారు" అని క్రైస్తవులు సూచింపబడినప్పుడు (రోమా 1:6, 7; 1 కొరింథీయులకు 1:24; యూదా 1), దేవుని పిలుపుకు లోబడినవారని గుప్తం చేయబడినట్టు నేను చేర్చాలి.[25]

మనం "ఏర్పరచబడినవారం" (2 థెస్సలొనీకయులకు 2:13; 2 తిమోతి 2:10; తీతు 1:1; 1 పేతురు 1:1). "పిలువబడినవారు" అనేదానికి ఈ వర్ణన పదం సంబంధం కలిగియుంది, అయితే యిది ఆ ఐడియాని ముందుకు తీసికొని వెళ్లుతుంది. దేవుని ఆహ్వానాన్ని నిరాకరించేవారిని గూర్చి యేసు మాట్లాడినప్పుడు, "పిలువబడినవారు అనేకులు ఏర్పరచబడినవారు కొందరే" అని ఆయన తెలిపారు (మత్తయి 22:14). "ఏర్పరచబడడం" దేవుని ఏర్పాటుకు అనుకూలంగా స్పందించినదాన్ని గుప్తం చేస్తుంది. కాని దేవునిచే మనం "చేతితో ఏరుకొనబడినవారమని" – మనం ఎవరిమో ఏమైయున్నామో అనేదానిమీద కాదని నేను నొక్కి చెప్పగోరుచున్నాను (1 కొరింథీయులకు 1:27), ఆయన సహాయం మీద ఆధారపడి మనం ఏమి కాగలమో అనేదానిమీద ఆయన ఏరుకుంటాడు (కొలస్సయులకు 3:12).

చివరి పదం "నమ్మకమైనవారు." మొదటి రెండు మాటలు దేవునిమీద వెలుగును ప్రచురింపజేస్తాయి: యిది వెలుగును మనమీద వేస్తుంది. మనలను పిలుచుటచేతను ఏర్పరచుకొనుటచేతను ప్రభువు తన నమ్మికను మనయందు వ్యక్తపరచారు; యిప్పుడు

ఆయనకు ఆయన పనికి మన నమ్మకత్వాన్ని ప్రదర్శించడం ద్వారా ఆయన నమ్మికకు తగినవారంగా మనలను మనమే కనుపరచుకుంటాం. "మరియు గృహనిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైనవాడైయుండుట అవశ్యకము" (1 కొరింథీయులకు 4:2; KJV).[26] ఈపాటికి, ప్రకటన 2:10 నీకు కంఠత వచ్చియుండాలి: "మరణమువరకు నమ్మకముగా ఉండుము, ... ."

## ముగింపు

గెలుపు విషయమై మనం ఎందుకు నమ్మిక కలిగియుండవచ్చు? మనం చదివిన లేఖన భాగంలో అయిదు సంగతులు గుప్తమైయున్నాయి: (1) యేసు మనకొరకు తన రక్తం చిందించినందున మనం గెలుస్తాం; (2) పాపం స్వనాశన కారియైనందున మనం గెలుస్తాం; (3) సమస్తం దేవుని వశములో ఉన్నందున మనం గెలుస్తాం; (4) క్రీస్తుయేసు అందరికి ప్రభువైయున్నందున మనం గెలుస్తాం; ఈ తొలి నాల్గు కారణాలు మారనివి, మార్చలేనివి. ఐదవది, నీకు, నాకు సంబంధించి, కీలకమైనది: (5) తన ఏర్పాటులో యేసు మనలను చేర్చుకొనినందున మనం గెలుస్తాం. కడపటి హేతువు వ్యత్యాసమైనదై యుంది: అది కేవలం "పిలువబడినవారికి, ఏర్పరచబడినవారికి, మరియు నమ్మకమైన వారికి" మాత్రమే.

మనలో ప్రతి ఒక్కరం సువార్తవలన పిలువబడ్డాం, అయితే ఆ పిలుపుకు విశ్వాసం, మారుమనస్సు, బాప్తిస్మముల ద్వారా బదులిచ్చామా (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38)? "రక్షణ కొరకు" మనలను ఏర్పరచుకోవాలని దేవుడు వాంఛిస్తున్నాడు (2 థెస్సలొనీకయులకు 2:13), కాని మనలను రూపు దిద్దుకొని మార్చుకొనడానికి మనం ఒప్పుకున్నామా? ప్రభువు అన్ని విషయములలో నమ్మకమైనవాడైయున్నారు (హెబ్రీయులకు 10:23; ప్రకటన 3:14; 19:11), అయితే మనం ఆయనకు నమ్మకముగా ఉన్నామా (ఎఫెసీయులకు 1:1; కొలస్సయులకు 1:2)? "పిలువబడినవాడవై, ఏర్పరచబడినవాడవై, నమ్మకమైనవాడవై" ఉండనట్టయితే, 17వ అధ్యాయంలోని అభయం నీదైయుండదు. ప్రభువుకు నమ్మకమైన విధేయతతో నీవు రావలసి వస్తే, యిప్పుడే దాన్ని జరిగించు.

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

"గొఱ్ఱెపిల్ల ద్వారా విజయం" అనేది 14వ వచనం మీద ఆధారపడి ప్రసంగించవచ్చు. "పిలువబడినవారు, ఏర్పరచబడినవారు, మరియు నమ్మకమైనవారు" అనే మాటలను నొక్కి పలుకుతు "పిలువబడినవారు, ఏర్పరచబడినవారు, మరియు నమ్మకమైనవారు" అంటూ ప్రసంగం చేయవచ్చు. దేవుని ప్రజలను వర్ణించడానికి క్రొత్త నిబంధనలో లెక్కలేనన్నిసార్లు పిలువబడినవారు, ఏర్పరచబడినవారు, నమ్మకమైనవారని వినియోగించ బడ్డాయి (కంకార్డెన్సు చూడు).

## సూచనలు

[1]"ప్రభువులకు ప్రభువు రాజులకు రాజు" అనే ప్రయోగం ఎంతో ఎక్కువ ప్రాధాన్యత గలది. [2]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 90. [3]"ఎన్నడూ లేని మరెన్నడూ ఉండబోని యుద్ధం" అని ఈ పుస్తకంలో ముందుగా కన్పించే పాఠంలో చూడు. [4]"యుద్ధాలను" సూచించే మూడు లేఖన భాగాలలో definite article ("the" in English) ఉంది కాని 17:14లో లేదు. 17:14లో సూచింపబడింది 12:17లో లాంటిదే. [5]17:14ను పట్టుకొని వారు ప్రభువుతోనే యుద్ధం చేశారు గాని, ఆయన అనుచరులతో కాదని ఎవరైనా చెప్పినట్టయితే, తన శిష్యులపై దాడి చేయడంవలన సాతాను ఎల్లప్పుడు ప్రభువుపై దాడి చేస్తాడన్న సంగతిని గుర్తుంచుకో (అపొస్తలుల కార్యములు 8:1; 9:5). [6]F. W. Farrar, *History's Witness to Christ,* quoted in Jim McGuiggan, *The Book of Revelation, Looking Into the Bible Series* (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 27-28. [7]18వ అధ్యాయంలోని రాజులు రోమా పతనంవలన విలపిస్తున్నట్టు చెప్పబడినందున, 2వ వచనంలో పలుకబడిన రాజులును వీరును ఒక్కటే కారని కొందరు నమ్ముతారు (18:9, 10). ఏదియెలాగున్నా, ఒక కార్యాన్ని జరిగించి 2 కొరింథీయులకు 7:10లో చెప్పబడిన "లోక సంబంధమైన దుఃఖాన్ని" కలిగియుండడం సహజం కావచ్చు. ఈ రాజులు దేవుని చిత్తాన్ని గూర్చిన గ్రహింపు లేకుండ ఉద్దేశ రహితంగా చేస్తున్నారే గాని స్వయంగా చేసేవారు కారు. [8]16వ అధ్యాయాన్ని యెహెజ్కేలు 23:1–35లోని రూపకాలంకారంతో పోల్చి చూడు. మార్కు 3:23–26ను కూడ చూడు. అపవాది "తనకు తానే విభాగింపబడినదానికి" మన ప్రస్తుత లేఖనమే ఉదాహరణ. [9]Martin H. Franzmann, *The Revelation to John* (St. Louis, Mo.: Concordia Publishing House, 1976), 119. [10]వస్త్ర హీనముగా చేయబడు అవమానమును నహూము 3:5 చూడు.

[11]పాత నిబంధనలో మాంసం తినడమనేది క్రూరమైన కార్యం (కీర్తన. 27:2; మీకా 3:3). [12]"భక్షించుట" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి "తిండిబోతులా తినడం" అని అర్థం. [13]రోమా నగరం ప్రతి మూలంనుండి విప్పివేయబడుతుంది అనే గ్రాఫిక్ పదాలతో యిది శిక్షింపబడింది. [14]పాత నిబంధనలో బహు నీచమైన పాపములకు యిది శిక్ష (లేవీయకాండము 20:14; 21:9). [15]ఇది పట్టణం యొక్క నాశనాన్ని గూర్చి వర్ణించినా, పదాలు మానవ జీవిని తన పునీత స్థితిని చెరపడాన్ని చిత్రిస్తుంది: ఆడంబరమైన దాని వస్త్రములు దానిపైనుండి ఊడదీయబడ్డాయి, దాని దేహం భక్షింపబడింది; అది అగ్నిచేత దహించబడింది. ఈలాటి క్రూరమైన కార్యాన్ని చిత్రించడానికి నేను గాని, లేక Brian Watts ఉదాహరణలతో గాని ప్రయత్నం చేయలేదు. సౌందర్యకరమైన శోధనలకు లొంగవద్దని చెప్పడానికి తగిన మాటలను వినియోగించు. [16]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 355. [17]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 225. [18]బయటనుంచి క్రూర దళం వచ్చేకి ముందుగానే రోము కూలిపోయింది. [19]ప్రకటన గ్రంథంలో "దేవుని వాక్కులు" అనే పదం వాక్యంలోని ఏ వాగ్దానముకైనా, భవిష్యానికైనా వర్తించవచ్చు. [20]Philip Edgcumbe Hughes, *The Book of Revelation: A Commentary* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1990), 188.

[21]Hailey, 356. యెషయా 10:5–7లో మరొక బైబిలు ఉదాహరణ కనుగొనవచ్చు. [22]బైబిల్లో మరోచోట, ఈ పదజాలం దేవునికి వినియోగింపబడింది (ద్వితీయోపదేశకాండము 10:17; దానియేలు 2:47; 1 తిమోతి 6:15). ప్రకటనలో అది ప్రభువైన యేసునకు వర్తింపజేయబడిందనే వాస్తవం ఆయన దేవత్వాన్ని స్థిరపరుస్తుంది. [23]Quoted in David F. Burgess, comp., *Encyclopedia of Sermon Illustrations* (St. Louis: Concordia Publishing House, 1988), 36. [24]విజయంలోని మన పాలుపొంపులు 12:11లో నొక్కి చెప్పబడింది. *"పిలువబడిన వారు, ఏర్పరచబడివారు, మరియు నమ్మకమైనవారు"* "ప్రభువు యొక్క పరివారమే గాని ఆయన మూలాధారాలు కారు. వారు స్వతంత్రముగానున్న సహాయ ఆధారం ఎన్నటికే కారు ఎందుకంటే ఆయనకు అలా ఎవరూ అవసరముందరు. చెప్పబడిన ఆ లక్షణాలే నిజంగా వారు ఆయన మీద ఆధారపడినట్టు చూపుతాయి. అయితే ఆయన విజయాన్ని వీరు పంచుకుంటారు." (*Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987], 206). [25]"సంఘము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి అక్షరార్థం "బయటికి పిలువబడినవారు" అని. [26]మత్తయి 25:21, 23ను కూడా చూడు.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రకటనకు 17:14 "చర్చనీయాంశ వచనమని" కొందరు ఎందుకు నమ్ముతారు?
2. "మనం ఎందుకు గెలుస్తామో" ఈ పాఠం అయిదు కారణాలిస్తుంది. మొదటి కారణమేమి? ఈ కారణం ఎంత ప్రాముఖ్యమైయ్యింది?
3. పాఠంలో యివ్వబడిన రెండవ కారణమేమి?
4. కడకు ఒకరినొకరు ద్వేషించుకొంటూ, ఒకరినొకరు నాశనం చేసికొనడంలో అంతమైయున్న రాజకీయ "మిత్ర కూటమికి" సంబంధించిన ఉదాహరణల నియ్యగలవా?
5. 17:16లోని స్త్రీ నాశనం యొక్క చిత్రం రోమా పట్టణ నాశనమునకు వర్తింపజేయుము.
6. ఇయ్యబడిన మూడవ కారణమేమి?
7. "దేవుని మాటలు నెరవేరుటకు దేవుడు వారికి బుద్ధి పుట్టించెను" అనే ఆలోచనను రేకెత్తించే ప్రతిపాదనను చర్చించు (17:17).
8. దేవుడు జనములను ఏలుతున్నాడు అని ఈ పాఠంలో యివ్వబడిన ఉదాహరణలను చర్చించు. ఇతర బైబిలు ఉదాహరణలను నీవు ఆలోచించగలవా?
9. "మనం గెలుస్తాం" అనడానికి నాల్గవ కారణమేమి?
10. యేసు "ప్రభువులకు ప్రభువు రాజులకు రాజు" (17:14) అనే వాస్తవం వ్యక్తిగతంగా నీ మీద ఎట్టి ప్రభావాన్ని కనుపరచుతుంది?
11. పాఠంలో యివ్వబడిన అయిదవ కారణమేమి?
12. "పిలువబడినవారు, ఏర్పరచబడినవారు, నమ్మకమైనవారు" అనే మాటల భావాన్ని చర్చించు. ఈ మాటలు నిన్ను వర్ణిస్తాయా? కానట్టయితే, నీవు ఏమి చేయాలి?